ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.08.2026 సమయం: 15.00 గంటలు

ముఖ్యాంశాలు

1. పబ్లిక్ పరీక్షల్లో అనుచిత పద్ధతుల నివారణకు సంబంధించిన 2026 సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు.
2. ఆంధ్రప్రదేశ్ భోగాపురంలో నూత నంగా నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయా న్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ కలలను సాకరం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని చెప్పారు.
3. కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను తగ్గి స్తున్నట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. సవరించిన ధరలు ఈరోజు నుంచి అందుబాటులోకి వస్తాయి.
4. గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో అత్యుత్తమ ప్రతిభ చూపి పతకాలు సాధించిన మన క్రీడాకారులకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి అబినందనలు తెలియజేశారు.

---

**President**

పబ్లిక్ పరీక్షల్లో అనుచిత పద్ధతుల నివారణకు సంబంధించిన 2026 సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ బిల్లుకు పార్లమెంట్ గురువారం నాడు ఆమోదం తెలిపింది. పబ్లిక్ పరీక్షల్లో అక్రమ పద్ధతులకు పాల్పడే వారి పట్ల కఠినవైఖరిని అవలంభిస్తూ శిక్షలు, విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు బిల్లు వీలు కల్పిస్తుంది. విద్యార్థుల భవిష్యత్ పరిరక్షించే విధంగా చట్టపరంగా పటిష్టమైన వ్యవస్థను రూపొందించి పరీక్షా విధానంలో పారదర్శకత, సమగ్రత, నిష్పాక్షికత ఉండేందుకు బిల్లు రూపొందించబడింది. అక్రమ పద్ధతులకు పాల్పడిన వారికి పదేళ్ల వరకు కారాగారం, 10 కోట్ల రూపాయల జరిమానా

దోషుల ఆస్తి జప్తు వంటివి ఈ బిల్లులో భాగమయ్యాయి. రాష్ట్రపతి ఆమోదంతో న్యాయ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

NSD

**PM-AP VISIT**

ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం, టర్మినల్ బిల్డింగ్ ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంలోని అత్యాధునిక సౌకర్యాలను పరిశీలించారు. 5 వేల 640 కోట్ల వ్యయంతో పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ పద్ధతిలో నిర్మించిన ఈ విమానాశ్రయం యేటా 60 లక్షల ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత వ్యవస్థలు, ఆటోమేటెడ్ బ్యాగేజ్ నిర్వహణ, బయోమెట్రిక్ ప్రాసెసింగ్ నూతన విమానాశ్రయం ప్రత్యేకత. అంతకుముందు అక్కడికి చేరుకున్న ప్రధానమంత్రికి రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. లక్షలాది ప్రజలు హాజరవుతున్న ఈ కార్యక్రమంలో ఉత్తారాంధ్ర సంస్కృతిని ప్రతిభింబించేలా 13 వేల మంది దింసా కళాకారులు చేసిన నృత్యం ఆకర్షణగా నిలిచింది. సభను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి భారీ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి ఊతంతో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ కలలను సాకారం చేసేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**బైట్ – నరేంద్ర మోదీ**

ఉడాన్ పథకం వల్ల దేశంలోని పేద ప్రజలు సైతం విమానాయానం చేయగలుగుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఆసియాలోనే అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంధ్ర ప్రజలకు లాభాన్ని చేకూరుస్తోందని అన్నారు.

**బైట్ – నరేంద్ర మోదీ**

అంతకుముందు ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త విమానాశ్రయ నిర్మాణం వల్ల ఇక ఉత్తరాంధ్రకు వలసలు పెరుగుతాయని అన్నారు.

**బైట్ – చంద్రబాబు నాయడు**

పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర ప్రజలకు సింహద్వారం వంటిదని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ప్రధానమంత్రి ఈరోజు రాష్ట్రంలో 18 వేల కోట్ల రూపాయలు విలువ చేసే పలు ఇతర ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

NSD

## PM - KARNATAKA

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని కర్ణాటక చేరుకుని అక్కడ స్వామి వివేకానంద సాంస్కృతిక యువ కేంద్రం - వివేక స్మారకను ప్రారంభిస్తారు . 81 వేల చదరపు అడుగుల ప్రాంతంలో ఏర్పాటైన ఈ కేంద్రంలో ఎగ్జిబిషన్ హాల్, 4డి ఎక్స్ పీరియన్స్ కేంద్రం, 700 మందికి సరిపడే సమావేశ మందిరం, గ్రంధాలయం, ధ్యాన యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా వివేక స్మారక కలిగి ఉంది.

NSD

## COMMERCIAL LPG-PRICE REDUCED

19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి. ఈ నిర్ణయం రెస్టారెంట్లు, హోటళ్లు తదితర ఆహార వ్యాపార సంస్థలకు ఊరట కలిగిస్తోందని భావిస్తున్నారు. సవరించిన ధరలు ఈ రోజు నుంచి అందుబాటులోకి వస్తాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ వెల్లడించింది.

NSD

**జమ్మూ కశ్మీర్- ఎక్స్ గ్రేసియా**

కుల్గామ్ కేలం ప్రాంతంలో నిన్న సాయంత్రం జరిగిన ఉగ్రదాడిలో గాయాలపాలైన కార్మికులిరువురు మృతి చెందారు. ఈ సంఘటన పట్ల లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా .. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి కుల్గామ్ జిల్లా యంత్రాంగం ప్రకటించిన 6 లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి అదనంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 10 లక్షల రూపాల ఎక్స్ గ్రేసియాను ప్రకటించారు.

NSD

**JAISHANKAR-IRAN FM**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల పట్ల భారత్ ఆందోళన చెందుతున్నట్లు మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కి తెలియజేశారు. నిన్న సాయంత్రం అరాగ్చితో జరిపిన టెలిఫోన్ సంభాషణలో వాణిజ్య నౌకలు, ప్రయాణికులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని, ఇటువంటి చర్యలకు పాల్పడిన ఎవరిని భారత్ సమర్థించబోదని అన్నారు. భారత్ దౌత్యపరమైన చర్చలకే ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా చేసిన సోషల్ మీడియా పోస్టులో జయశంకర్ స్పష్టం చేశారు.

NSD

**REV ITALY-SPAIN BORDERS**

గత ఇరవై నాలుగు గంటల్లో తమ భూభాగంలోని సెవ్ఉటా నగరంలోనికి 60 వేలకు పైగా మొరాకో శరణార్థులు ప్రవేశిం చడంతో స్పెయిన్ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. దాంతో వీటి కట్టడికి ఇటలీ సరిహద్దుల వద్ద రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసింది. దాంతో 29 ఐరోపా దేశాలకు సులభమైన రవాణా సదుపాయాన్ని అందించే స్పెయిన్ షెంజన్ సౌకర్యం కూడా

ప్రస్తుతం నిలిచిపోనుంది. ఇటలీ భద్రతా యూరోపియన్ యూనియన్ సరిహద్దులను కాపాడేందుకు ఈ చర్య అనివార్యమైందని ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజాని వెల్లడించారు.

NSD

**CWG MEDALS**

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో భారతీయ క్రీడాకారులు నిన్న అత్యుత్తమ ప్రతిభ కనపరిచి, జూడోలో 2 బంగారు పతకాలు, జావెలిన్ త్రోలో 2 పతకాలు, డి క్యాతలాన్ లో తొలి కాంస్య పతకం సాధించారు. కామన్వెల్త్ గేమ్స్ లో తొలిసారి జూడో విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించిన అస్మిత డే, హర్ష సింగ్ చరిత్ర సృష్టించారు. ఇక మహిళల 57 కిలోల విభాగంలో యామిని మౌర్య మరో రజత పతకాన్ని అందించారు. అథ్లెటిక్స్ లో ఒలింపియన్ నీరజ్ చోప్రా పురుషుల జావెలిన్ త్రోలో రజతాన్ని గెలుచుకోగా, యశ్వీర్ సింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. డీ క్యాతలాన్ లో తేజస్వి శంకర్ కాంస్యాన్ని సాధించి క్రీడా చరిత్రలో తన పేరు లిఖించుకున్నారు. ఇక భారతీయ బాక్సర్లు అత్యుత్తమ ప్రదర్శనతో సెమీ ఫైనల్లో స్థానాలను ఖరారు చేసుకున్నారు. విజేతలకు  రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమ దీ అబినందనలు తెలియజేశారు.

NSD

**RAJNATH - RAJARASHI PURUSHOTTAM**

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రచయిత రాజ శ్రీ పురుషోత్తమ్ దాస్ టండన్ జయంతి సందర్భంగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. స్వతంత్ర్య సమరంయ ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో స్ఫూర్తిని నింపే రచనలతో పురుషోత్తమ్ దాస్ జాతిని జాగృతం  చేశారని, టండన్ జాతికి చేసిన సేవలను మరువజాలమని తరతరాలకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని రాజ్ నాథ్ నివాళులర్పించారు.

NSD

**flood situation**

ఒడిశాలో వరద భీభత్సం కొనసాగుతోంది, రాష్ట్రంలోని నదులు పొంగి ప్రవహిస్తుండడంతో అనేక గ్రామాలు నీట మునిగిపోయాయి. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ రోజు హెలీక్యాప్టర్ ద్వారా భద్రక్, బాలసోర్, జాజ్ పూర్, కేంజర్ సహా ఇతర వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. అధికారులతో సహాయ, పునరావస చర్యలను సమీక్షిస్తారు. కాగా ఇతర జిల్లాల్లో వరద నీరు తగ్గడంతో తిరిగి మాములు పరిస్థితులు నెలకొంటున్నాయి.

NSD

**KERALAM-RAIN**

గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో కేరళలో పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగి పడిన ఘటనలు, వరద పరిస్థితులు నెలకొన్నాయి. 14 జిల్లాల్లో అతి భారీ వర్షాలు సూచిస్తూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మూడు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది.

NSD